RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజా గళం

తెలుగు దినపత్రిక

నిజామాబాద్ | సంపుటి : 20 | సంచిక : 293 | పబ్లిషర్ : కొక్కు రవికుమార్ | శుక్రవారం 11 - 9 - 2026 | పేజీలు : 4 | వెల : రూ. 1 - 00

### జోర్డాన్‌పై దాడిలో పలు అమెరికా విమానాలు ధ్వంసం!

టెహ్రాన్: జోర్డాన్‌లో ఉన్న ఎయిర్‌బేస్‌పై ఇరాన్ జరిపిన దాడిలో పలు అమెరికా విమానాలు ధ్వంసం అయినట్లు ఓ నివేదిక రిలీజైంది. ఏ-10 థండర్‌బోల్ట్.. వార్తాగ్ విమానాన్ని పేల్చేశారు. దాని రెక్క మిస్సైనట్లు గుర్తించారు. ఇక మరో ఎఫ్-15 యుద్ధ విమానాలు 8 వరకు డ్యామేజ్ అయినట్లు రిపోర్టులో తెలిపారు. మువాఫక్ సాల్తీ ఎయిర్ బేస్‌పై జరిగిన దాడిలో ఆ నష్టం జరిగింది. ఇరానీ దాడులను తిప్పికొట్టేందుకు జోర్డాన్‌లోని అమెరికా దళాలు సుమారు 30 పేట్రియాట్ క్షిపణులను ఫైర్ చేసినట్లు తెలిసింది. 5 ఇరానీ ట్యాంకర్లను పేల్చిన ఘటనకు ప్రతీకారంగా ఇరాన్ దాడులకు దిగింది. రెండు యుద్ధ నౌకలపై దాడి చేసినట్లు ఐఆర్జీసీ తెలిపింది.

### ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

మంత్రి రాజనర్సింహ

హైదరాబాద్, సెప్టెంబర్ 10: ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. వారు కోరుకున్న విధంగా ఆరోగ్య సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. జులై 17 నుంచి నూతన ఈహెచ్ఎస్ సదుపాయం అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈహెచ్ఎస్ పరిధిలో 17 లక్షలకు పైగా లబ్ధిదారులు ఉన్నారని వివరించారు.

## ఆర్టీసీని నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం: మంత్రి పొన్నం



హైదరాబాద్, సెప్టెంబర్ 10: ఆర్టీసీ పేద ప్రజలకు లైఫ్ లైన్ లాంటిదని తెలంగాణ రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకార్ అభివర్ణించారు. గురువారం అసెంబ్లీలో ఆర్టీసీపై సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. హైదరాబాద్‌లో మినీ ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని చూస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరంలో 540 ఎలక్ట్రికల్ బస్సులు నడుస్తున్నాయని వివరించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన రోజే అసెంబ్లీ నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు.గత ప్రభుత్వం టీజీఎస్ఆర్టీసీని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఆర్టీసీ డిపోలలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. యాదాద్రి జిల్లాలోని వంగపల్లి మండలంలో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ఆసిఫాబాద్, కాగజ్ నగర్‌లో ఆర్టీసీ డిపోల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మిర్యాలగూడలో నూతన డిపో ఏర్పాటుపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. చనిపోయిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

## బొల్లారం ఆయుధాల కేసులో బిగ్ ట్విస్ట్.. ముగ్గురు ఆర్మీ అధికారుల అరెస్ట్!



, సికింద్రాబాద్: బొల్లారం మద్రాస్ రెజిమెంట్ ఆయుధాల చోరీ కేసులో కీలక పురోగతి చోటుచేసుకుంది. కేసు దర్యాప్తులో భాగంగా ముగ్గురు సీనియర్ ఆర్మీ అధికారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. తదుపరి విచారణ కోసం వారిని ఢిల్లీలోని ఆర్మీ ప్రధాన కార్యాలయానికి తరలించినట్లు తెలుస్తోంది. ఆయుధాల మాయం వెనుక అసలు కుట్ర ఏంటి? ఎవరి కోసం ఈ చోరీకి పాల్పడ్డారు? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. కాగా, నలుగురు అగ్నివీర్ గార్డులు అందించిన కీలక సమాచారం తోనే దాదాపు పది రోజుల తర్వాత ఆయుధాల చోరీ వ్యవహారం గుట్టు రట్టయినట్లు సమాచారం. శిక్షణ కోసం ఉపయోగించే ఆయుధాలకు సాధారణంగా కోడింగ్ నంబర్లు ఉండవని గుర్తించిన నిందితులు.. పక్కా ప్రణాళికతో సుమారు మూడు నెలల పాటు విడతల వారీగా ఆయుధాలను మాయం చేసినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. వర్షం పడిన ఓ రాత్రి ఆయుధాగారం తాళాలు పగలగొట్టి.. బయటి వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు నమ్మించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. అంతకుముందు ప్రతిరోజూ రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు సీసీ కెమెరాలను నిలిపివేయడం, విధుల్లో ఉన్న గార్డులను ఇతర పనులకు పంపించడం వంటి చర్యల ద్వారా ఆయుధాలను బయటకు తరలించినట్లు దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ వ్యవహారంలో 12 అత్యాధునిక ఆయుధాలతో పాటు సుమారు 2 వేల రౌండ్ల బుల్లెట్లు మాయమైనట్లు సమాచారం. ఈ మందుగుండు సామగ్రి మొత్తం సుమారు క్వింటా బరువు ఉంటుందని తెలుస్తోంది. భారీ మొత్తంలో ఆయుధాలు, బుల్లెట్లు ఎలా బయటకు వెళ్లాయి? వాటిని ఎక్కడికి తరలించారు? అన్నదానిపై అధికారులు దృష్టి సారించారు. ఈ కేసు తీవ్రత దృష్ట్యా డిఫెన్స్ ఇంటెలిజెన్స్, మిలిటరీ పోలీస్ అధికారులు రంగంలోకి దిగారు. అరెస్టయిన అధికారుల కాల్ డేటా, బ్యాంకు లావాదేవీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

## రేవంత్ రెడ్డిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తాం: హరీశ్‌రావు




**హైదరాబాద్,సెప్టెంబర్,10:** కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా ఫేక్ అకౌంట్లను సృష్టించి ప్రతిపక్షాలపై అత్యంత దుర్మార్గమైన దాడికి పాల్పడుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకులే స్వయంగా నిర్వహిస్తున్న ఒక ఫేక్ అకౌంట్‌లోని పోస్టులను పట్టుకుని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రస్తావించడం కన్నా దౌర్భాగ్య పరిస్థితి మరొకటి లేదని ఎద్దేవా చేశారు.తాజాగా సోషల్ మీడియాలో కలకలం రేపుతున్న 'సంధ్యా రావు' అనే ఫేక్ అకౌంట్ వెనుక కాంగ్రెస్ పార్టీ హ్యాండ్లర్లే ఉన్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ఆ నకిలీ ఖాతాలో చేసిన వ్యాఖ్యల ఆధారంగా ముఖ్యమంత్రి శాసనసభను తప్పుదోవ పట్టించారని, దీనికి బాధ్యత వహిస్తూ రేవంత్ రెడ్డి వెంటనే సభకు, ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సదరు ఫేక్ అకౌంట్‌పై తక్షణమే సమగ్ర విచారణ జరిపించి, దాని వెనుక ఉన్న ముఠాను అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించిన అంశంపై ముఖ్యమంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తామని... అలాగే ఈ పరువు నష్టం, నకిలీ ఖాతాల వ్యవహారంపై పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేయనున్నట్లు స్పష్టం చేశారు.


## టీడీపీ నేత హత్య కేసులో వైసీపీ నేత లొంగుబాటు




నెల్లూరు, సెప్టెంబర్ 10: టీడీపీ నేత బాలయ్య హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వైసీపీ నాయకుడు కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో లొంగిపోయారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం.. ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు ఆయన్ను నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. కాగా.. పెళ్లకూరు మండలం చిల్లకూరు ప్రాంతంలో ప్రభుత్వ భూములు, కాలువలను సత్యనారాయణ రెడ్డి ఆక్రమించారంటూ పలువురు టీడీపీ నేతలు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీనిపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి.. కాలువ, పోరంబోకు భూమి ఆక్రమణకు గురైనట్లు తేల్చారు. అదే ప్రాంతంలో తన పొలానికి రోడ్డు వేసేందుకు యత్నించగా టీడీపీ నేతలు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో వారిపై రౌడీలు, వైసీపీ కార్యకర్తలతో సత్యనారాయణ రెడ్డి దాడికి దిగినట్టు తెలుస్తోంది.ఈ దాడిలో టీడీపీ నేత బాలయ్య ఛాతీపై పిడిగుద్దులతో విరుచుకుపడటంతో ఆయన తీవ్రంగా గాయపడి మృతిచెందారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. సత్యనారాయణ రెడ్డిని ప్రధాన నిందితుడిగా చేర్చారు. దీంతో న్యాయస్థానంలో లొంగిపోయిన సత్యనారాయణ రెడ్డికి కోర్టు రెండు వారాల పాటు రిమాండ్ విధించింది.


## బ్రిక్స్ సదస్సుకు భారీ భద్రతా ఏర్పాట్లు..

### 500 సీసీటీవీ కెమెరాలు.. 7,000 మంది భద్రతా సిబ్బంది



**న్యూఢిల్లీ,సెప్టెంబర్,10:** దేశరాజధాని ఢిల్లీ నగరం బ్రిక్స్ సదస్సుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో అధికారులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. 18వ బ్రిక్స్ సదస్సు ఢిల్లీలో సెప్టెంబర్ 12, 13వ తేదీల్లో జరగనుంది. 11వ తేదీ నుంచే అతిథులు రానున్నారు. అక్కడి భారత్ మండపంలో జరగనున్న ఈ అంతర్జాతీయ సదస్సుకు రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్ వంటి నేతలు హాజరవుతున్నారు. అందుకే భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. సదస్సు జరిగే ప్రాంతాలతోపాటు, అతిథులు బస చేసే హోటళ్ల వద్ద కనీవిని ఎరుగని భద్రతా ఏర్పాట్లు చేశారు. దాదాపు 500 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. తుగ్లక్ రోడ్ పోలీస్ స్టేషన్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. 7,000 మంది భద్రతా సిబ్బందిని నియమించారు. వీరిలో ఢిల్లీ పోలీసులతోపాటు పారామిలిటరీ దళాలు, ఎన్ఎస్‌జీ, ఐబీ, ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది పని చేస్తున్నారు. మరోవైపు అంతర్జాతీయ అతిథులు వస్తున్నందున ఢిల్లీ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సుందరీకరణ బాధ్యతలు చేపట్టారు. 15,000కుపైగా పూల మొక్కల్ని ఏర్పాటు చేశారు. బ్రిక్స్ సదస్సుకు ప్రధాని మోదీ నేతృత్వం వహిస్తారు. పుతిన్, జిన్‌పింగ్, పెజెష్కియాన్‌తోపాటు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా వంటి నేతలు హాజరవుతున్నారు. బ్రెజిల్, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేసియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి 11 దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరుకానున్నారు. ఈ సదస్సులో బ్రిక్స్ సభ్య దేశాల మధ్య వ్యాపారం, వాణిజ్యం, పెట్టుబడులు, భద్రత, సహకారం, రవాణా, సరఫరా, టెక్నాలజీ వంటి అంశాలపై చర్చలు, ఒప్పందాలు ఉంటాయి. ఇండియా ఈ సదస్సు నిర్వహిస్తుండటం ఇది నాలుగోసారి. గతంలో 2012, 2016, 2021లో బ్రిక్స్ సదస్సు నిర్వహించింది.

## ట్రంప్ "ఉచితాలు".. భారత ఎన్నికల నుంచి పాఠాలు.?




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా భారతీయ ఎన్నికల నుంచి ప్రభావితమైనట్లు కనిపిస్తోంది. నవంబర్‌లో అమెరికాలో మిడ్ టర్మ్ ఎన్నికలు ముంచుకొస్తున్న సమయంలో సంచలన హామీ ఇచ్చారు. రిపబ్లికన్ పార్టీ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్, సెనేట్ రెండింటిపైనా నియంత్రణ కొనసాగించే అవకాశం ఇస్తే ప్రతీ వయోజన అమెరికన్ పౌరుడికి 5000 డాలర్ల డివిడెంట్ ఇస్తామని ప్రకటించారు. డల్లాస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ట్రంప్ ఈ హామీ ఇచ్చారు. అయితే, ఈ డబ్బును ఎలా చెల్లిస్తారు.? ఎక్కడి నుంచి ఇస్తారు? అనే దానిపై క్లారిటీ లేదు."ఉచితాల"తో పోల్చారు. మన దేశంలో ఎన్నికల్లో ఓటర్లను ఆకట్టుకోవడానికి మిక్సీలు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు, స్కూటీలు ఇలా ఉచితాలను ప్రకటించడం చూస్తూనే ఉంటాం. తమిళనాడులో సంక్షేమ పథకాలతో ప్రారంభమైన ఈ సంస్కృతి అన్ని రాష్ట్రాలకు, అన్ని పార్టీలకు పాకింది. ఉచితాలు లేకుంటే గెలిచి అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడు ట్రంప్ హామీ కూడా భారత రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత హామీలాగే ఉంది. 2026 నవంబర్‌లో మిడ్‌టర్మ్ ఎన్నికల్లో గెలిస్తే ట్రంప్‌కు ఆ దేశ చట్టసభలపై నియంత్రణ ఉంటుంది. కాంగ్రెస్‌లోని రెండు సభల్లో నియంత్రణ కోల్పోతే రాజకీయంగా ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. ఇప్పటికే, ట్రంప్ అప్రూవల్ రేటింగ్ యూఎస్‌లో నానాటికి పడిపోతోంది. ఇక ఇరాన్ యుద్ధం ట్రంప్ వ్యూహానికి బెడిసికొట్టింది. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికలు కీలకంగా మారాయి. దీంతోనే తన పార్టీకి ఓటేస్తే 5000 డాలర్లు అంటూ కొత్త హామీని ముందుకు తీసుకువచ్చారు.

## చెరువుల్లో గణేష్ నిమజ్జనాలు.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన



**హైదరాబాద్,సెప్టెంబర్,10:** నగరంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై వస్తున్న వ్యతిరేక ప్రచారాలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఫుల్ క్లారిటీ ఇచ్చారు. చెరువుల్లో గణేష్ నిమజ్జనానికి తాము ఎప్పుడూ వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. 'హైడ్రా' ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్న చెరువుల్లో విగ్రహాల నిమజ్జనానికి పూర్తిగా అనుమతి లేదంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలు ఎలాంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని కోరారు. కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన నాలుగైదు చెరువుల వద్ద మాత్రమే ఆంక్షలు ఉన్నాయని స్పష్టం చేశారు.దేశంలో ప్రప్రథమంగా బయో డైవర్సిటీ అమీన్ పూర్ చెరువును గుర్తించారని రంగనాథ్? గుర్తు చేశారు. నేచురల్ వెట్ ల్యాండ్ కింద కాప్రా చెరువును కేంద్రం గుర్తించిందని తెలిపారు. కాప్రా చెరువులో ప్రస్తుతం నీళ్లు లేవని, అక్కడ సమస్యలను సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక నగరంలోని మిగతా అన్ని చెరువుల్లోనూ వినాయక నిమజ్జనాలు యథావిధిగా జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ప్రధాన నీటి వనరులు, చెరువులు దెబ్బతినకుండా ఉండేలా ఉత్సవ కమిటీలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా బేబీ పాండ్స్ ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు.

## చైనా పోర్టులో ఘోర ప్రమాదం.. 20 మంది మృతి...



చైనా పోర్టులో కార్గో నౌకలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో నౌకలోని 20మంది స్పాట్ లోనే మరణించారు. ప్రమాదం జరిగిన నౌక లైబీరియా జెండాతో ఉన్న ఓషియన్ మెలోడీ నౌకగా గుర్తించారు. ఈ నౌకను మరమ్మత్తుల కోసం పోర్టులో నిలిపివేసినట్టు అధికారులు చెబుతున్నారు. ఉదయం 11.15 గంటల ప్రాంతంలో ఈ అగ్నిప్రమాదం జరిగినట్టు తెలిపారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు, మరణాలకు దారి తీసిన పరిస్థితులపై ఏజెన్సీ మొదట్లో వివరాలను వెల్లడించలేదు.మరోవైపు మరణాలపై కూడా ఇంకా పూర్తి వివరాలు వెల్లడించలేదు. బోటులో మరికొందరు చిక్కుకుపోయి ఉండవచ్చని, లేదా గల్లంతై ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రమాదంపై స్పందించిన చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ గల్లంతైన వారి కోసం తక్షణమే గాలించాలని నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. ప్రస్తుతం ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# సంపాదకీయం

## ఎల్‌నినో సవాలు..

2026 వర్షాకాలం మనకు నేర్పుతున్న శాస్త్రం, తత్వం, జీవన సత్యం ఏమిటంటే... జీవసృష్టి ఎప్పుడూ ఒకే సమాధానం చెప్పదనే. మనిషి ఒక సమస్యను చూస్తే, ఈ భూగోళం దానికి ఎన్నో ప్రత్యామ్నాయాలను తన గర్భంలోనే దాచిపెడుతుంది. మనం ఆకాశం వైపు చూసి వర్షాన్ని ఊహిస్తాం, శాస్త్రవేత్తలు ఉపగ్రహాల డేటాను విశ్లేషించి అంచనాలు వేస్తారు, రైతు మాత్రం నేలను తాకి కాలం గురించి చెబుతాడు. కానీ వాతావరణం ఎవరి అంచనాలకూ పూర్తిగా లొంగదు. తన సమతుల్యతను కాపాడుకోవడానికి ఎప్పటికప్పుడు స్వతంత్ర మార్గాలను వెతుక్కుంటుంది. 2026 నైరుతి రుతుపవనాలు మనకు నేర్పిన అత్యంత లోతైన పాఠం ఇదే. ఈ ఏడాది కథ కేవలం కురిసిన వర్షాల గురించి మాత్రమే కాదు. ఒక సంక్షోభం ఎదురైనప్పుడు సహజ ప్రపంచం తనలోని అంతర్గత శక్తిని ఎలా మేల్కొల్పుతుందో చెప్పే అరుదైన శాస్త్రీయ, తాత్విక కథనం ఇది. పసిఫిక్ మహాసముద్రంలోని నీటి ఉష్ణోగ్రత కొద్దిగా పెరగడం అనేది వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న భారత రైతు జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది? ఇదే వాతావరణ శాస్త్రంలోని సంక్లిష్టమైన "టెలికనెక్షన్స్" అద్భుతం. ఎల్ నినో అనేది ఒక ప్రాంత సమస్య కాదు. అది ప్రపంచ గాలుల లయను మార్చే శక్తి. మేఘాల ప్రయాణాన్ని అడ్డుకుంటూ, తేమ ప్రవాహాన్ని బలహీనపరిచి రుతుపవనాల క్రమాన్ని దెబ్బతీస్తుంది. ఈ ఏడాది జూన్ నెలలో సరిగ్గా అదే జరిగింది. ఎల్ నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షపాతం సాధారణం కంటే 10% కంటే ఎక్కువ లోటును నమోదు చేసింది. పశ్చిమ, మధ్య భారతదేశంలో పొలాలు ఎండిపోగా, విత్తనాలు రైతుల చేతుల్లోనే ఉండిపోయాయి. "ఈసారి కరువు తప్పదా?" అనే ప్రశ్న దేశమంతా వినిపించింది. కానీ జూలై రాగానే కథ ఊహించని మలుపు తిరిగింది. జూలైలో కురిసిన సమృద్ధియైన వర్షాలు జూన్ లోటును పూర్తిగా భర్తీ చేయడమే కాకుండా, సాధారణ స్థాయి కంటే అదనపు వర్షపాతాన్ని అందించాయి. ఒకే ఒక్క నెల వ్యవధిలో వాతావరణం తన సమీకరణాన్ని మార్చుకుంది. సాధారణంగా వర్షం అనగానే బెంగాల్ ఖాతంలో ఏర్పడే అల్పపీడనాలు, పసిఫిక్ నుంచి వీచే తేమ గాలులే గుర్తుకొస్తాయి. కానీ ఈసారి కథ కొంచెం భిన్నంగా సాగింది. మధ్య భారతదేశం, దక్షిణ భారతదేశం, పశ్చిమ కనుమలలో వేడెక్కిన నేలకూ, చుట్టూ ఉన్న సముద్రాలకు మధ్య ఉష్ణోగ్రత వ్యత్యాసం గణనీయంగా పెరిగింది. దీనికి స్థానిక తేమ తోడవడంతో ఉపఖండం లోపలే వరుసగా దేశీయ అల్పపీడన వ్యవస్థలు రూపుదిద్దుకున్నాయి. బయటి గాలుల సహకారం తగ్గినా, భారత ఉపఖండపు అంతర్గత వ్యవస్థలే సొంతంగా వర్ష మేఘాల గొలుసును నిర్మించుకున్నాయి. భారత వాతావరణ శాఖకి చెందిన నిపుణులు ఈ పరిణామాన్ని శాస్త్రీయంగా విశ్లేషిస్తూ: "పసిఫిక్ నుంచి తేమ ప్రవాహం క్షీణించినప్పుడు, భారత భూభాగంపై ఏర్పడిన స్థానిక అల్పపీడనాలు మరియు మధ్యప్రాంత వాతావరణ సుడిగుండాలు కలసి స్థానిక తేమను వర్షంగా మార్చాయి. ఇది అంతర్జాతీయ గాలులపై ఆధారపడకుండా నిలబడిన ఒక ప్రత్యేక స్థానిక వాతావరణ ప్రతిస్పందన." అన్నారు. జీవపరిణామ శాస్త్రంలో ఒక అందమైన సూత్రం ఉంది. అదే "రిజిలియెన్స్". అంటే దెబ్బతిన్న తర్వాత కూలిపోకుండా, కొత్త రూపంలో మళ్లీ నిలబడే సామర్థ్యం. నది ప్రవాహం: ఒక నదికి పెద్ద బండరాయి ఎదురైతే అది తన ప్రయాణాన్ని ఆపదు; ఆ రాయి పక్కనుంచే ఒక కొత్త దారిని సృష్టించుకుని ముందుకు సాగుతుంది. మానవ రోగనిరోధక వ్యవస్థ: మన శరీరానికి వైరస్ సోకినప్పుడు రోగనిరోధక వ్యవస్థ తన లోపల నుంచే కొత్త యాంటీబాడీలను తయారుచేసి పోరాడుతుంది. వెదురు చెట్టు: తుఫాను వచ్చినప్పుడు వెదురు చెట్టు విరిగిపోదు, గాలికి అనుగుణంగా వంగుతుంది. గాలి తగ్గగానే మళ్లీ నిటారుగా నిలబడుతుంది. సహజ ప్రపంచం కూడా సరిగ్గా ఇదే చేసింది. ఎల్ నినో ఒక దారిని బలహీనపరిస్తే, మన భారతీయ భూభాగం మరొక అంతర్గత దారిని తెరిచింది. జూలై వర్షాలు ఖరీఫ్ పంటలకు ప్రాణం పోయడమే కాక, ఎండిపోతున్న జలాశయాలను, భూగర్భ జలాలను వేగంగా నింపాయి. అయితే ఈ విజయంతో ఎల్ నినో ప్రమాదం ముగిసిపోయిందని భావించడం సరైంది కాదు. శాస్త్రం అలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోదు. ప్రస్తుతం లభ్యమవుతున్న డేటా ప్రకారం ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో "బ్రేక్ మాన్సూన్" (వర్షాలు లేని పొడి విరామాలు) వచ్చే అవకాశం ఉందనే హెచ్చరికలు ఉన్నాయి. కానీ వాతావరణం అనేది ముందే రాసిపెట్టిన పుస్తకం కాదు. పరిస్థితులకు అనుగుణంగా తన కథను తానే తిరిగి రాసుకునే నిరంతర ప్రవాహం. ఈ భూగోళాన్ని జయించాలని చూసిన ప్రతి నాగరికత చరిత్రలో కలిసిపోయింది. సహజ ప్రపంచపు రహస్యాలను అర్థం చేసుకోవాలని ప్రయత్నించిన నాగరికతలు మాత్రమే కాల పరీక్షను తట్టుకుని ముందుకు సాగాయి. శాస్త్రం మనకు విశ్లేషణను, డేటాను, అంచనాలను ఇస్తుంది. జీవసృష్టి మాత్రం మరొక గొప్ప పాఠం నేర్పుతుంది. ఏ వ్యవస్థా శాశ్వతం కాదు; ఏ సంక్షోభమూ చివరి అధ్యాయం కాదు. మార్పే శాశ్వతం, అనుకూలించడమే జీవం. అందుకే ఆశ అనేది శాస్త్రానికి విరుద్ధం కాదు. ఆశ అనేది ప్రకృతి చరిత్రను లోతుగా అర్థం చేసుకున్న మనిషి వినయం. మార్గాలు మారవచ్చు, సమాధానాలు మారవచ్చు, కానీ భూమిపై జీవాన్ని నిలబెట్టాలనే సంకల్పం ఎప్పటికీ మారదు.

పబ్లిషర్ : కొక్కు రవికుమార్

# పంచాయతీలకు నిధుల వినియోగంలో జాప్యానికి చెక్

**- పంచాయతీరాజ్ సవరణ బిల్లుతో గ్రామాల అభివృద్ధికి మరింత ఊతం**

**- అసెంబ్లీలో సవరణ బిల్లుకు మద్దతుగా మాట్లాడిన ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి**

**నిజామాబాద్ రూరల్ సెప్టెంబర్ 10( ప్రజాగళం )**గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను మరింత సులభంగా, వేగంగా వినియోగించుకునేలా తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం--2018 (నాలుగో సవరణ) బిల్లు-2026 కు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి శాసనసభలో మద్దతు తెలిపారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు నిధుల కొరతతో పాటు నిధుల వినియోగంలో జాప్యాన్ని తొలగించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 70, సబ్ సెక్షన్ (3)కు సవరణ చేస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రవేశపెట్టిన బిల్లుపై ఎమ్మెల్యే భూపతి రెడ్డి గురువారం సభలో మాట్లాడారు.ఇప్పటివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామ పంచాయతీలకు వివిధ పథకాల కింద వచ్చే నిధులు ట్రెజరీ ద్వారా జమ కావడం, వాటిని అభివృద్ధి పనులు, సిబ్బంది జీతాలు, ఇతర అవసరాలకు వినియోగించుకునే క్రమంలో అనేక పరిపాలనా ప్రక్రియల కారణంగా జాప్యం జరుగుతుండేదని ఎమ్మెల్యే వివరించారు. కొన్ని సందర్భాల్లో నిధుల ఉపసంహరణకు నెలల సమయం పట్టడంతో గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ఆలస్యమయ్యేవని తెలిపారు.



కొత్త సవరణతో గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి, వివిధ పథకాల ద్వారా వచ్చే నిధులను స్థానిక సహకార బ్యాంకులు, జాతీయ బ్యాంకులు, పోస్టాఫీసుల్లో జమ చేసుకునే అవకాశం కలుగుతుందని భూపతి రెడ్డి తెలిపారు. దీనివల్ల గ్రామ పంచాయతీలు తమ అవసరాలకు అనుగుణంగా నిధులను సకాలంలో వినియోగించుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేసుకునే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, పంచాయతీ భవనాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి నిధుల సకాలంలో లభ్యత ఎంతో కీలకమని ఆయన అన్నారు. నిధులు ఉన్నప్పటికీ వాటి వినియోగంలో జాప్యం జరగడం వల్ల గ్రామాల అభివృద్ధి ప్రభావితం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సవరణను తీసుకురావడం అభినందనీయమన్నారు.స్థానిక సంస్థల బలోపేతమే ప్రజాపాలన లక్ష్యం.గ్రామ పంచాయతీలను మరింత స్వయం సమర్థవంతంగా తీర్చిదిద్దడంతో పాటు స్థానిక సంస్థలకు పరిపాలనా సౌలభ్యాన్ని కల్పించడంలో ఈ సవరణ కీలక అడుగుగా నిలుస్తుందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఆలస్యం కాకుండా, ప్రజలకు అవసరమైన పనులకు సకాలంలో అందుబాటులోకి రావాలి. నిధుల వినియోగంలో జాప్యాన్ని తగ్గించి, గ్రామ పంచాయతీలకు మరింత వెసులుబాటు కల్పించే ఈ సవరణను స్వాగతిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు.స్థానిక సంస్థలను బలోపేతం చేయడం, గ్రామీణాభివృద్ధికి వేగం పెంచడం ప్రజాపాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలలో ఒకటని భూపతి రెడ్డి పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల ఆర్థిక నిర్వహణలో పారదర్శకతను కొనసాగిస్తూ, నిధులు సకాలంలో ప్రజా అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.గ్రామీణ తెలంగాణ అభివృద్ధికి ఉపయోగపడే ఈ సవరణ బిల్లుకు శాసనసభలో తన సంపూర్ణ మద్దతు ఉంటుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి స్పష్టం చేశారు.

# గోదావరి పుష్కరాలకు విస్తృతఏర్పాట్లు

**- ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వెల్లడి**

**- కందకుర్తి, యంచ పుష్కర ఘాట్ల వద్ద అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.**

**- పాల్గొన్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు.**

**నిజామాబాద్, సెప్టెంబర్ 10 (ప్రజాగళం ప్రతినిధి)** గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపడుతున్నట్లు ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది జూన్, జూలై మాసాలలో జరిగే గోదావరి పుష్కరాల సందర్భంగా పుణ్య స్నానాల కోసం జిల్లాలోని వివిధ పుష్కర క్షేత్రాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ల వద్ద సదుపాయాల కల్పన కోసం అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. త్రివేణి సంగమ ప్రాంతం అయిన రెంజల్ మండలం కందకుర్తి వద్ద, నవీపేట మండలం యంచ వద్ద గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులకు గురువారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ భవేష్ మిశ్రా శంకుస్థాపనలు చేశారు. కందకుర్తి వద్ద నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో రూ. 6.05 కోట్ల అంచనా వ్యయంతో పుష్కర ఘాట్ నిర్మాణానికి, పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో రూ. 3.90 కోట్ల నిధులతో రోడ్ల నిర్మాణాలకు, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ. 5.00 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా యంచ వద్ద రూ. 2.15 కోట్ల నిధులతో పుష్కర ఘాట్, రూ. 70 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో అట్టహాసంగా నిర్వహించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. ఒక్క కందకుర్తి పుష్కర క్షేత్రం వద్దనే అన్ని శాఖల పనులను కలుపుకుని సుమారు 30 కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నామని వివరించారు. భక్తుల రాకపోకలు, పార్కింగ్, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సేవలు, దుస్తులు మార్చుకునే గదులు తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా, సురక్షితమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాగా, పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఈ సందర్భంగా



కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు.పుష్కర ఘాట్ల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పుణ్య స్నానాల కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకెళ్లాలని అన్నారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, తహసీల్దార్లు శ్రవణ్, వెంకట రమణ, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# ఫ్రూట్ మార్కెట్ వ్యాపారులు ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించకుండా సహకరించాలి....

**- నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచన....బోధన్ లో ఫ్రూట్స్ వ్యాపారులతో కలిసి మాట్లాడి సూచనలు చేసి న పోలీస్ కమిషనర్**

**బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 10:** (ప్రజా గళం)బోధన్ పట్టణంలోని ఫ్రూట్ మార్కెట్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గురు వారం ఫ్రూట్ మార్కెట్ ప్రాంతాన్ని సందర్శించి,అక్కడి వ్యాపారులతో స్వయంగా మాట్లాడారు.మార్కెట్‌కు వచ్చే వాహనాలను రహదారులపై అడ్డంగా నిలపడం, సరుకుల లోడింగ్,అన్‌లోడింగ్ సమయంలో రోడ్డుపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించడం వంటి కారణాలతో సాధారణ ప్రజలు,వాహనదారులు ఇబ్బందులు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వ్యాపారులు తమ వ్యాపార కార్యకలాపా లను నిర్వహించడంతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులకు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.మార్కెట్ ప్రాంతంలో వాహనాల రాకపోకలు సజావుగా జరిగేలా వాహనాలను క్రమపద్ధతిలో నిలిపే లా చర్యలు తీసుకోవాలని,రహదారులను ఆక్రమించ కుండా చూడాలని తెలిపారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వ్యాపారులు,మార్కెట్ నిర్వాహకులు, వాహనదారులు బాధ్యతగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ట్రాఫిక్ సమస్యల పరిష్కారాని కి అవసరమైన చర్యలను పోలీస్ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తుందని ఆయన తెలిపారు.ప్రజల సౌకర్యం, ట్రాఫిక్ క్రమబద్ధీకర ణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అయన సూచించారు.ఈ సందర్భంగా బోధన్ ఎసిపి. శ్రీనివాస్,ఎస్. హెచ్.ఓ.వెంకట నారాయణ, ఎస్.ఐ. హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్.అంబేద్కర్ పట్ల కల్పిత వ్యాఖ్యలు చేసిన హమా రా ప్రసాద్ పై చర్యలు తీసుకోవాలి...

## నాగన్ పల్లి గ్రామ స్తులు బోధన్ రూరల్ పోలీసులకు పిర్యాదు...



**బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 10:(ప్రజా గళం)**భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్.బాబాసాహెబ్ అంబే ద్కర్ పట్ల కల్పిత నాయకుడు అనే పుస్తకం పుస్తకం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బోధన్ మండలం నాగన్ పల్లి గ్రామ సర్పంచ్ వినోద్(చోటు),అంబేద్కర్ సంఘంఅధ్యక్షులు ఎన్.విశ్వనాథ్ లు పోలీసు లనుకోరారు.ఈమేరకు గురువారం బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు హమర ప్రసాద్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రసాద్ ప్రచారం చేస్తున్న పుస్తకంలోని అభ్యంతర అంశాలకు సమగ్ర విచారణ జరిపి చట్టాన్ని ఉల్లంఘిం చినట్లు తేలితే అతనిపై సంబంధిత చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో నాగన్ పల్లి గ్రామస్తులు బి.కార్తీక్,ఎం.భాస్కర్,ఎస్ వినోద్ కుమార్,సాయికుమార్,టి.సురేందర్ తదితరు లు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్ల పై మున్సిపల్ కమిషనర్ కు బిజెపి బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత....

**బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 10: (ప్రజా గళం)**రానున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పట్టణ పరిధిలోని 38 వార్డులలో శానిటేషన్,అలాగే దెబ్బతిన్న రోడ్ ల మరమ్మత్తు పనులు చేపట్టి,గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు జరిగినపుడు మంచినీటి వ్యవస్థ,ఇస్తారాకులు తొలగింపుకు భారతీ య జనతా పార్టీ బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ ఆధ్వర్యంలో రానున్న వినాయ క చవితి ఉత్సవాల సందర్భంగా పట్టణ పరిధిలోని 38 వార్డులలో శానిటేషన్,గించడం వంటి చర్యలు తీసుకో వాలని భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపీ కిషన్ మున్సిపల్ కమిష నర్ జాదవ్ కృష్ణను కోరారు,ఈ మేరకు కమిషనర్ కు గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పసుపులేటి గోపికిషన్ మాట్లాడుతూ..బోధన్,శక్కర్ న గర్,జూనియర్ కాలేజ్ బావి,పసుపు వాగు వద్ద నిమ జ్జన సమయంలో ఇబ్బందులు ఎదురుకాకుండా క్రేన్ ల ఏర్పాటు,బైపాస్ ప్రాంతంలో లైట్ల ఏర్పాటు రథలు వెళ్లే దారిలో ప్రమాదకరమైన వైర్లని తొలగించి గణేష్ మండ పాల దగ్గర శుభ్రతగా ఊడ్చి,ముగ్గులు వేయడం,జూని యర్ కళాశాల వద్ద ఉన్న బావి చుట్టూ ఫెన్సింగ్ అలాగే ఇనుప జాలి ఏర్పాటు చేయించాలని బోధన్ మున్సిప ల్ కమిషనర్ ని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్ట ణ మాజీ అధ్యక్షులుకొలిపాక బాలరాజు,సీనియర్ నాయకులు గుంత గంగాధర్, మాజీ కౌన్సిలర్లు గొడుగు ధర్మపురి,మాసిని వినోద్,బిజెపి పట్టణ ప్రధాన కార్యద ర్శి మీర్జాపూర్ అరవింద్,నాయకులు హన్మండ్లు చారి, పెరక





వెంకటేష్,బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఏనుగంటి గౌతమ్ గౌడ్,నాయకులు కలిగోట కృష్ణ,గడ్డం శ్రీనివాస్, దుర్గా ప్రసాద్,బొడ్డు సురేష్,హరి,రవి కుమార్,అనీల్, పడాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో కోటి ఓట్లు మిస్సింగ్!

**హైదరాబాద్:** కేంద్ర ఎన్నికల సంఘం తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో చేపట్టిన సమగ్ర ప్రక్షాళన ప్రక్రియ రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. రెండు రాష్ట్రాల్లో కలిపి సాంకేతికంగా కోటి ఇరవై లక్షలకు పైగా ఓట్లు చెల్లుబాటు కాకుండా పోతున్నాయి. జాబితా నుంచి తొలగింపునకు గురవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటూ కీలకమే అయినప్పటికీ, ప్రధాన రాజకీయ పార్టీలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేయకపోవడం, సైలెంట్‌గా ఉండటం వెనుక ఏం జరుగుతోంది? వాస్తవానికి ఈ గల్లంతు ప్రక్రియ అంతా అర్హులైన ఓటర్లను తొలగించడం కాదని, ఓటర్ల జాబితాను క్లీన్ క్రమంలో జరుగుతున్న సాంకేతిక ప్రక్రియ అని పార్టీలకు స్పష్టమైన అవగాహన ఉంది. ఉమ్మడి రాష్ట్ర విడిపోయాక , హైదరాబాద్ కేంద్రంగా స్థ స్థిరపడిన లక్షలాది మందికి ఏపీ, తెలంగాణ రెండింటిలోనూ ఓట్లు ఉన్నాయి. దీనికి తోడు మరణించిన వారి పేర్లు తొలగించకపోవడం, ఆధార్‌తో ఎపిక్ సీడింగ్ జరగడం వల్ల ఈ డూప్లికేట్ , ఇన్-యాక్టివ్ ఓట్లను ఈసీ వ్యవస్థ పసిగట్టి తొలగిస్తోంది. ఇది ఓటు హక్కును కాలరాయడం కాదని తెలిసే ప్రధాన పార్టీలు దీనిపై వీధిపోరాటాలకు దిగడం లేదు.అయితే, తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకుని ఈసీ వద్ద తరచూ ఫిర్యాదులు చేస్తోంది. దీని వెనుక కాంగ్రెస్ పార్టీకి బలమైన రాజకీయ సమీకరణాలు ఉన్నాయి. గడిచిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల గణాంకాలను పరిశీలిస్తే, పట్టణ ప్రాంతాల్లో ఉన్న బోగస్, డబుల్ ఓట్లు ఫలితాలను ప్రభావితం చేశాయని కాంగ్రెస్ భావిస్తోంది.

# ఆల్ప్రాజోలం అక్రమ రవాణాదారులపై పోలీసుల ఉక్కుపాదం

**- డ్రగ్స్ అక్రమ రవాణా ద్వారా సంపాదించిన రూ : 3.02 కోట్లాది రూపాయల విలువైన ఆస్తులపై జప్తు కు చర్యలు**

**- అంతర్రాష్ట్ర డ్రగ్ అక్రమ సరఫరా నెట్‌వర్క్‌పై పకడ్బందీ దర్యాప్తు. - పోలీస్ కమీషనర్ సాయి చైతన్య వెల్లడి**



**నిజామాబాద్ క్రైమ్ సెప్టెంబర్ 10 (ప్రజాగళం )**నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఆల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల అక్రమ తయారీ , రవాణా , సరఫరా, విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తులపై పోలీస్ శాఖ ఉక్కు పాదం మోపింది. నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు, నిజామాబాద్ ఏసీపీ బి. ప్రకాష్ యాదవ్ పర్యవేక్షణలో , నిజామాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ సి. హెచ్. శ్రీనివాస్, ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తులో అంతర్రాష్ట్ర ఆల్ప్రాజోలం అక్రమ సరఫరా నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారు.నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆల్ప్రాజోలం అక్రమ సరఫరాకు పాల్పడుతున్న ఐదుగురు అంతర్రాష్ట్ర డ్రగ్ స్మగ్లర్లపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి , వారిలో నలుగురిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.వారి వద్ద నుండి సుమారు 1.087 కిలో గ్రామ్స్ ఆల్ఫ్రాజోలం, హ్యుందాయ్ ఐ 20 కారు ( ూా 18 ఎ 4755 ), మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు ( ూా 08 జు+ 2753 ) , 5 మొబైల్ ఫోన్లు, 3.50 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.కేసు దర్యాప్తులో భాగంగా నిందితులను విచారించగా ఆల్ప్రాజోలం అక్రమ సరఫరాకు సంబంధించిన కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. వారి విచారణ, ఇతర ఆధారాల ఆధారంగా ఆల్ప్రాజోలం మాదకద్రవ్యాన్ని రాజస్థాన్ రాష్ట్రం నుండి మహారాష్ట్ర మీదుగా అక్రమంగా సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.అక్కడి నుండి చిన్న మొత్తాలలో వివిధ మార్గాల ద్వారా ఆల్ప్రాజోలంను నిజామాబాద్, నిర్మల్ ప్రాంతాలకు అక్రమంగా తరలించి , స్థానికంగా మాదకద్రవ్యానికి డిమాండ్ ఉన్న వ్యక్తులకు సుమారు కిలోకు రూ.4 లక్షల నుండి రూ.5 లక్షల వరకు విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. ఈ అక్రమ మాదకద్రవ్యాల వ్యాపారం ద్వారా నిందితులు భారీ మొత్తంలో అక్రమంగా నగదు సంపాదించినట్లు గుర్తించారు. ఆ నగదుతో కార్లు, వ్యవసాయ భూములు, ఇంటి స్థలాలు, నివాస గృహాలు కొనుగోలు చేయడంతో పాటు, బ్యాంకు ఖాతాల్లో నగదు నిల్వలు మరియు డిపాజిట్లు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. హౌఅక్రమంగా సంపాదించిన ఆస్తుల గుర్తింపు, జప్తు.డ్రగ్స్ డబ్బుతో కూడగట్టిన రూ: 3.02 కోట్ల ఆస్తులపై జాప్తు చర్యలు మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు , వారు డ్రగ్స్ అక్రమ వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులను గుర్తించి , చట్టప్రకారం జప్తు/అటాచ్‌మెంట్ చర్యలు చేపట్టడంపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో నిజామాబాద్ , నిర్మల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని సంబంధిత సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాలు , తహశీల్దార్ కార్యాలయాలను సంప్రదించి నిందితులు, వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన స్థిర , చర ఆస్తుల వివరాలను సేకరించారు.దర్యాప్తులో ూా1 గంధం శ్రీనివాస్ గౌడ్, వారి కుటుంబ సభ్యులు , ూా2 బొట్ల కాటమయ్య గౌడ్ ఆల్ప్రాజోలం అక్రమ విక్రయాల ద్వారా సంపాదించినట్లు అనుమానిస్తున్న ఆస్తులను గుర్తించారు. ప్రభుత్వ విలువల ప్రకారము సుమారు రూ : 3.02 కోట్ల ఆస్తులను గుర్తించగా , బహిరంగ మార్కెట్లో వాటి విలువ ఎన్నోరెట్లు ఎక్కువగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.గుర్తించిన ఆస్తులపై సంబంధిత కాంపిటీంట్ అథారిటీ , చేనై వారి ద్వారా ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ సెక్షన్ 68ఎఫ్ (2) కింద జప్తు/అటాచ్‌మెంట్ చర్యలకు ఆదేశాలు జారీ అయ్యాయి. నిందితులు అక్రమంగా సంపాదించిన ఆస్తులను గుర్తించి , సంబంధిత అధికారుల ద్వారా జప్తు / అటాచ్‌మెంట్ చర్యలు చేపట్టేందుకు సుమారు ఒక సంవత్సరం పాటు నిరంతర దర్యాప్తు, న్యాయపరమైన ప్రక్రియ కొనసాగింది. ఈ కేసు దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసులు సమర్థవంతంగా వినియోగించారు. నేరంతో సంబంధం ఉన్న సుమారు 10 మంది వ్యక్తుల మొబైల్ ఫోన్ సమాచారాన్ని సేకరించి, విశ్లేషించి , దర్యాప్తుకు అవసరమైన కీలక సమాచారాన్ని సేకరించారు. ఆల్ప్రాజోలం అక్రమ రవాణాను గుర్తించడం నుంచి డ్రగ్ నెట్‌వర్క్‌ను ఛేదించడం , అక్రమంగా సంపాదించిన ఆస్తులను గుర్తించడం , వాటిపై చట్టపరమైన జప్తు / అటాచ్‌మెంట్ చర్యలు చేపట్టే వరకు సుమారు 10 మంది పోలీసు సిబ్బంది చేసిన నిరంతర కృషి ఫలితంగానే ఈ చర్యలు సాధ్యమయ్యాయని పోలీస్ కమీషనర్ తెలిపారు. హౌడ్రగ్స్ అక్రమ రవాణాలో పాల్గొనే వ్యక్తులను అరెస్ట్ చేయడం మాత్రమే కాకుండా , మాదకద్రవ్యాల అక్రమ వ్యాపారం ద్వారా సంపాదించిన అక్రమ ఆస్తులను గుర్తించి జప్తు చేయడం ద్వారా డ్రగ్ మాఫియాపై ఆర్థికంగా కూడా గట్టి దెబ్బ కొట్టే విధంగా చర్యలు కొనసాగిస్తామని పోలీస్ కమీషనర్ స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల తయారీ , కొనుగోలు , రవాణా , నిల్వ , పంపిణీ , విక్రయాలు , ఆర్థిక లావాదేవీలు, వినియోగం వరకు మొత్తం డ్రగ్ వ్యవస్థపై నిరంతర నిఘా కొనసాగుతుందని , అంతర్ జిల్లా పోలీసుల సమన్వయంతో దర్యాప్తును మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన నిజామాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ సి. హెచ్. శ్రీనివాస్ సంబంధిత పోలీసు సిబ్బందిని, ఈగల్ టీమ్ ను పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ప్రజలకు , ముఖ్యంగా యువత, విద్యార్థులకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు , విద్యాసంస్థల నిర్వాహకులు , ప్రజాప్రతినిధులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ అక్రమ రవాణా , అక్రమ నిల్వ , విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112 కు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్ నెట్‌వర్క్‌లను పూర్తిగా నిర్మూలించడంలో , ఆల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో , ముఖ్యంగా యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని పోలీస్ కమీషనర్ తెలిపారు.

# ఆత్మహత్యలపై తమ దృక్పథాన్ని మార్చుకోవాలి

**- ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ ర్యాలీ,సదస్సు**

**- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజశ్రీ**



**నిజామాబాద్ వైద్య విభాగం సెప్టెంబర్ 10 (ప్రజా గళం)** ఆత్మహత్యలపై తమ దృక్పథాన్ని మార్చుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి రాజశ్రీ సూచించారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లాలోని అన్ని పీహెచ్ సీ, యూపీహెచ్ సీ లలో సమాజ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజశ్రీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ అవగాహన ర్యాలీ, అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజశ్రీ మాట్లాడుతూ,ఆత్మహత్యలపై ఉన్న నిశ్శబ్దం, అపోహలు, కళంక భావనను తొలగించి, సమస్యలపై బహిరంగంగా మాట్లాడేలా ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించాలి. బాధలో ఉన్న వ్యక్తిని తీర్పు ఇవ్వకుండా, విమర్శించకుండా, సానుభూతితో వినడం ఎంతో ముఖ్యమైనది. ఆత్మహత్యకు సంబంధించిన ఆలోచనలు, నిరాశ, ఒంటరితనం, తీవ్రమైన మానసిక ఒత్తిడి లేదా ప్రవర్తనలో ఆకస్మిక మార్పులు కనిపించినప్పుడు వాటిని తీవ్రంగా పరిగణించి, సకాలంలో సహాయం అందించాలి. మానసిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని నిందించకూడదు, అవమానించకూడదు, వివక్ష చూపకూడదు. మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానంగా ముఖ్యమైనదని ప్రజలకు అవగాహన కల్పించాలి. గర్భిణీ స్త్రీల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. తల్లి మానసిక ఆరోగ్యం మెరుగ్గా ఉంటే తల్లి, పుట్టబోయే శిశువు ఆరోగ్యంపై సానుకూల ప్రభావం ఉంటుంది. అధిక ఒత్తిడి, ఆందోళన లేదా నిరాశ ఉన్నట్లయితే కుటుంబ సభ్యులు సహకరించి, అవసరమైనప్పుడు మానసిక ఆరోగ్య నిపుణుల సలహా తీసుకునేలా చూడాలి. యుక్తవయస్కులు, యువతలో మొబైల్,సోషల్ మీడియా వినియోగాన్ని తగ్గించి, కుటుంబ సభ్యులు, స్నేహితులతో తమ భావాలు, సమస్యలను స్వేచ్ఛగా పంచుకునే వాతావరణాన్ని కల్పించాలన్నారు.. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనిస్తూ, వారిని మందలించడం కంటే వారితో మాట్లాడి, వినడం, అర్థం చేసుకోవడం అలవాటు చేసుకోవాలి. కుటుంబాలు, స్నేహితులు, విద్యాసంస్థలు, కార్యాలయాలు, సమాజం, ఆరోగ్య సంస్థలు కలిసి పనిచేస్తే ఆత్మహత్యల నివారణలో మరింత సమర్థవంతమైన ఫలితాలు సాధించవచ్చు. ఆత్మహత్య ఆలోచనలు ఉన్న వ్యక్తిని ఒంటరిగా వదిలేయకుండా, వెంటనే కుటుంబ సభ్యులు,నమ్మకమైన వ్యక్తుల సహకారం తీసుకుని, అవసరమైన ఆరోగ్య సేవలకు తీసుకెళ్లాలి. మానసిక ఆరోగ్య సహాయం కోసం ఎవశ్రీవ–హీూచీూూ టోల్–ఫ్రీ నంబర్: 14416 ను ఉపయోగించుకోవాలని ప్రజలకు తెలియజేయాలి. ఈ సేవ 24/7 అందుబాటులో ఉంటుంది. ఆరోగ్య సిబ్బంది తమ పరిధిలోని ప్రజలకు మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, ఆత్మహత్యల నివారణ, సకాలంలో సహాయం పొందడం గురించి నిరంతరం అవగాహన కల్పించాలి. ఈ సందర్భంగా తెలిమానస్ 114416 కరపత్రాలను డిఎంహెచ్వో చేతులమీదుగా ఆవిష్కరించారు. ఆత్మహత్యల నివారణపై వైద్య సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. ఒక వ్యక్తి తన సమస్యను మనతో పంచుకున్నప్పుడు మనం చూపించే ఒక్క సానుభూతి, ఒక్క శ్రద్ధ, ఒక్క సహాయక చర్య ఒక ప్రాణాన్ని కాపాడగలదు. ఆత్మహత్యల నివారణ అవగాహన ఒక్కరోజుకే పరిమితం కాకుండా, ప్రతి రోజు కొనసాగాల్సిన సామాజిక బాధ్యత. మనమందరం కలిసి ఆత్మహత్యలపై ఉన్న అపోహలను తొలగించి, సహాయం కోరడాన్ని ప్రోత్సహిద్దాం -- ప్రతి ప్రాణం విలువైనదేనని ఆమె స్పష్టం చేశారు.

# గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్ట్

**-రెండు లక్షల విలువైన నాలుగు కిలోల గంజాయి స్వాధీనం**



**నిజామాబాద్ క్రైమ్ సెప్టెంబర్ 10 (ప్రజాగళం)** నాందేడ్ నుండి నిజామాబాద్ వైపు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఆరవటౌన్ ఎస్ఐ సందీప్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై సందీప్ కుమార్ వివరాలను వెల్లడించారు. నిజామాబాద్ టౌన్ 6 వ టౌన్ ఎస్సై, సిబ్బందితో కలిసి జన్న పల్లి రైల్వే గేట్ దగ్గర గురువారం వెహికల్ చెకింగ్ నిర్వహిస్తుండగా ఒక షిఫ్ట్ కారు రాగ దానిని ఆపి విచారించగా ఇద్దరు వ్యక్తులు అనుమానంగా కనబడి పారిపోయే ప్రయత్నం చేయగా వారిని పట్టుకుని విచారించగా వారి వద్ద నాలుగు కేజీల గాంజా దొరికినది. గంజాయితో పట్టుబడిన వారు నాందేడ్ కు చెందిన ఆకులువార్ రాజేందర్,సద్దాంగా గుర్తించడం జరిగిందన్నారు వారు నాందేడ్ వద్ద యూపీ రాష్ట్రంలోని శంషాద్ నుండి గంజాయి తక్కువ ధరకు కొనుక్కొని దానిని నిజామాబాద్ లో అమ్మడానికి వస్తూ పట్టుబడగా వారు తమ నేరని ఒప్పుకున్నారు. వారి నుండి ఒక స్విఫ్ట్ కారు, నాలుగు కేజీల గంజాయి , వారి రెండు సెల్ఫోన్లను సీజ్ చేసి అటు ఇద్దరిపై కేసు నమోదు చేసి వారిరువురిని జుడిషియల్ కస్టడీకి పంపించనైనది. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రెండు లక్షల వరకు ఉంటుందన్నారు. గంజాయి పట్టుకున్న కేసులో కేసులో ఆరవ టౌన్ ఎస్సై సందీప్, నారాయణ సింగ్, సిబ్బందినీ నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ యాదవ్ అభినందించినారు.

# రాబోయే పండగలకు పటిష్టమైన బందోబస్తు - కమిషనర్ పి.సాయి చైతన్య వెల్లడి



**బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 10: (ప్రజా గళం):**రాబోయే పండగల నేపథ్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు . చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై నిర్విరమంగా దాడులు నిర్వహణ అవసరం అని, అట్లాగే పి.డి యాక్ట్ నమోదు,డయల్ 112 గురించి ముమ్మరంగా ప్రచారం చేయాలి అని చెప్పారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్ డివిజ న్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు డ్రగ్స్ అలాగే గంజాయి నిర్మూ లన కోసం ప్రత్యేక దాడులుకొనసాగించాలని, అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధి తుల పట్ల వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని,రౌడీషీటర్లు,పాత నేరస్తులు,బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. రిసెప్షన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ,స్టేషన్ పరిశుభ్రత,సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అయన తెలిపారు. సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి,నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారా నికి ప్రత్యేక చర్యలు తీసుకొని,రోడ్డు ప్రమాదాల నివార ణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని,ఎక్కువగా రోడ్డు ప్రమాదా లు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం,రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదల ను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే,స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమ న్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,త్రిబుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమా దాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డయల్ 112 గురించి ప్రజల వద్దకు చేరే విధంగా అనుక్షణం కృషి చేయాలి అని,రాబోయే పండుగల నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని, వాహనాల తనిఖీలు 24/7 తనిఖీలు చేయాలని,వాహనాల తనిఖీలు సమయంలో సిబ్బంది అలసత్వం పనికిరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసిపి. పి.శ్రీనివాస్,సిసిఆర్.బి ఎ.సి.పి. గురునాయుడు ,సిసిఆర్.బి.ఇన్స్పెక్టర్ ఆర్.అంజయ్య,సీఐ లు ఎస్.హెచ్.ఓ లు,ఎస్.ఐ లు,ఐటి కోర్స్ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్



**నిజామాబాద్ సిటీ సెప్టెంబర్ 10 (ప్రజా గళం )**జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ భవేష్ మిశ్రా గురువారం అదనపు కలెక్టర్ భుజంగరావుతో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామాగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అగ్నిమాపక శాఖ అధికారి శంకర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్, సిబ్బంది సాత్విక్, విజయేందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# నీటి వనరులు వృధా కాకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలి

**- అధికారులతో సమీక్షలో ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి**



**నిజామాబాద్, సెప్టెంబర్ 10 (ప్రజాగళం ప్రతినిధి )** ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో, అందుబాటులో ఉన్న నీటి వనరులు వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సమీక్ష జరిపారు. వివిధ జలాశయాలలో అందుబాటులో ఉన్న నీటి నిల్వల గురించి ఇరిగేషన్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే శ్రీరాంసాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో అతి తక్కువ నీటి నిల్వలు మాత్రమే అందుబాటులో ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎక్కడ కూడా చుక్క నీరు సైతం వృధా కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తాగునీటి అవసరాలకు నీటిని నిలువ ఉంచుతూ, పంటలను కాపాడేందుకు వీలుగా రెండు తడుల వరకు సాగు నీటిని విడుదల చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. నిజాంసాగర్, శ్రీరాంసాగర్ జలాలు చివరి ఆయకట్టు వరకు చేరేలా గట్టి నిఘా ఉంచాలని, నెల రోజుల పాటు క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ నీటి నిల్వలు వృధా కాకుండా చూడాలని సూచించారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతుల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశాలలో ఎంతమాత్రం రాజీ పడబోమని, నీటి వృధా జరిగి పంటలు ఎండితే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని తేల్చి చెప్పారు. నీటి వృధాను నిలువరించేందుకు అవసరమైన చోట కాలువలు, తూముల మరమ్మతులు వంటి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, ఈ పనులకు కావాల్సిన నిధులను సమకూరుస్తామని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. ఖరీఫ్ పంట సేకరణకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వీలుగా గోడౌన్ లలో నిలువ ఉన్న బియ్యం నిల్వలను నిర్దేశిత ప్రాంతాలకు వేగంగా తరలించాలని సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకుంటున్న బాలబాలికలకు ఏకరూప దుస్తులను త్వరితగతిన అందించాలని సూచించారు. విద్యార్థిని, విద్యార్థుల కొలతలకు అనుగుణంగా నాణ్యతతో యూనిఫాంలు కుట్టి అందించేలా స్వయం సహాయక సంఘాలకు బాధ్యతను అప్పగించడం జరిగిందని, వారు సకాలంలో దుస్తులు కుట్టి ఇచ్చేలా చూడాలన్నారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా రెవెన్యూ అధికారిణి గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాణాకలాన్ లో భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా ఎడ్ల పొలా ల అమావాస్య పండగ వేడుకలు...



**ఎడపల్లి,సెప్టెంబర్ 10: (ప్రజా గళం)** ఎడపల్లి మండలం రాణాకలాన్ గ్రామంలో గురువారం గ్రామస్తులు ఎడ్ల పొలాల అమావాస్య పండగ వేడుకల ను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రైతులు తమ ఎడ్లను అందంగా అలంకరించి హనుమాన్ ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎడ్ల పొలాల అమావాస్య పండుగ సందర్భంగా గ్రామ స్తులు రైతులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గెంటే అలేఖ్య శ్రీనివాస్ యాదవ్,ఉప సర్పంచ్ చింతల్ వారి రవి,మాజీ సర్పం చ్ పాల్ద భాస్కర్ రెడ్డి,రైతు నాయకులు మోపాల కమలాకర్ రెడ్డి,చెల్లెడి చిన్న రెడ్డి,గుండా శ్రీనివాస్, ఆకుల సురేష్,పాల్ద రాజా రెడ్డి,గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జాగ్రత్తగా ట్యాబ్లెట్లను బటానీల్లా తినేస్తున్నారా...?



తలనొప్పి, జ్వరం, ఎసిడిటీ వంటి సాధారణ సమస్యలకు డాక్టర్ సలహా లేకుండా మందులు వాడటం ఆరోగ్యానికి ప్రమాదకరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్వీయ వైద్యం వల్ల లక్షణాలు తాత్కాలికంగా తగ్గినా, అసలు వ్యాధి గుర్తించడంలో ఆలస్యం జరిగి సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. తలనొప్పి, జ్వరం, ఎసిడిటీ, ఒళ్లు నొప్పులు వంటి సాధారణ సమస్యలు వచ్చినప్పుడు చాలా మంది వైద్యుడిని సంప్రదించకుండా స్వయంగా మందులు కొనుగోలు చేసి వాడుతుంటారు. ఈ అలవాటు తాత్కాలిక ఉపశమనం కలిగించినప్పటికీ, దీర్ఘకాలంలో ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగించే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ముఖ్యంగా స్వీయ వైద్యం వల్ల అసలు వ్యాధి గుర్తించడంలో ఆలస్యం కావడంతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ప్రతి మందు ఒక నిర్దిష్ట వ్యాధి లేదా పరిస్థితికి అనుగుణంగా వైద్యులు సూచిస్తారు. వ్యాధి కారణాన్ని తెలుసుకోకుండా అదే మందును పదేపదే వాడటం వల్ల లక్షణాలు కొంతవరకు తగ్గినా, అసలు సమస్య మాత్రం అలాగే కొనసాగవచ్చు.

ఫలితంగా వ్యాధి మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఆలస్యంగా గుర్తించబడే అవకాశమూ ఉంది. ఇప్పటికే ఇతర అనారోగ్యాలకు మందులు వాడుతున్న వ్యక్తులు వైద్యుల సలహా లేకుండా కొత్త మందులు తీసుకుంటే ఔషధాల మధ్య పరస్పర చర్యలు జరిగే అవకాశం ఉంటుంది. దీనివల్ల అలర్జీలు, కాలేయం లేదా మూత్రపిండాలపై ప్రభావం, ఇతర అనుకోని దుష్ప్రభావాలు తలెత్తవచ్చు. అందుకే వైద్యుడిని సంప్రదించే సమయంలో ప్రస్తుతం వాడుతున్న అన్ని మందులు, విటమిన్లు, ఆయుర్వేద లేదా మూలికా ఉత్పత్తుల వివరాలను తెలియజేయడం అవసరం. జలుబు, దగ్గు వంటి సాధారణ సమస్యలకు కూడా చాలామంది యాంటీబయాటిక్స్‌ను స్వయంగా వాడుతుంటారు. అయితే అవసరం లేకుండా యాంటీబయాటిక్స్ తీసుకోవడం లేదా వైద్యుడు సూచించిన పూర్తి కోర్సును పూర్తి చేయకపోవడం వల్ల యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ ఏర్పడుతుంది. దీంతో భవిష్యత్తులో వచ్చే ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడం కష్టతరమవుతుంది. చిన్నపాటి అసౌకర్యాలకు వెంటనే మందులపై ఆధారపడకుండా ముందుగా విశ్రాంతి, సరైన ఆహారం, తగినంత నీరు తీసుకోవడం వంటి చర్యలు తీసుకోవాలి.

అయితే సమస్య పదేపదే వస్తుంటే, తీవ్రంగా ఉంటే లేదా కొన్ని రోజులైనా తగ్గకపోతే తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.

# తక్షణ శక్తినిచ్చే ఈ డ్రింక్ ఒక్కసారి ట్రై చేయండి



మనలో ఎంతో మంది విపరీత వేడితో ఇబ్బంది పడతారు. దీనిని క్షణాల్లో తగ్గించుకోవాలంటే ఈ డ్రింక్ తాగితే సరిపోతుంది. ఇది తాగితే, హెల్తీగా ఉంటారు. సత్తు పిండి డ్రింక్ రెసిపీకి కావలసిన పదార్థాలు: నాలుగు టేబుల్ స్పూన్స్ సత్తు పిండి, రెండు గ్లాస్ లు చల్లటి నీరు, రెండు టేబుల్ స్పూన్స్ బెల్లం పొడి, ఒక టేబుల్ స్పూన్ జీలకర్ర పొడి, పావు టేబుల్ స్పూన్ యాలకుల పొడి, ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం, రుచికి సరిపడా చిటికెడు ఉప్పు, నాలుగు ఐస్ క్యూబ్స్ ,తరిగి పెట్టుకున్న పుదీనా ఆకులను తీసుకోవాలి. సత్తు పిండి డ్రింక్ రెసిపీ తయారీ విధానం స్టెప్ 1 : ఒక గిన్నెలో సత్తు పిండిని తీసుకుని, దానిలో కొద్దిగా నీరు పోసి ఉండలు లేకుండా దీనిని మంచిగా కలుపుకోవాలి. ఆ తర్వాత దీనిలో కొద్దిగా చల్లటి నీటిని పోస్తూ మిక్స్ చెయ్యాలి. ఇంకా దీనిలో కొద్దిగా ఇప్పుడు బెల్లం కూడా పొడి వేసి మొత్తం కరిగేపోయే వరకు కలపాలి. సత్తు పిండి డ్రింక్ రెసిపీ తయారీ విధానం స్టెప్ 2 : ఒక టేబుల్ స్పూన్ యాలకుల పొడి, రుచికి సరిపడా ఉప్పు వేసి ఒకటికి రెండు సార్లు బాగా కలపాలి. ఇంకా దీనిలో మీరు కావాలనుకుంటే కొద్దిగా నిమ్మరసం కూడా వేసి ఈ టెస్ట్ ను ఎక్కువ పెంచుకోవచ్చు. ఇంకా దీనిలో నాలుగు పుదీనా ఆకులు కూడా వేసి కలిపితే ఫ్రెష్ గా ఉంటుంది. సత్తు పిండి డ్రింక్ రెసిపీ తయారీ విధానం స్టెప్ 3 : ఇంకా ఈ గ్లాస్‌లో నాలుగు ఐస్ క్యూబ్స్ వేసి సత్తు పిండి డ్రింక్ పోయాలి. దీని పైన అర టేబుల్ స్పూన్ యాలకుల పొడి చల్లితే రుచి అద్భుతం అని చెప్పాలి. ఇంకా ఇలా తయారు చేసుకున్న తరవాత దీనిని చల్లగా తాగితే అబ్బబ్బా సూపర్ అంటూ తాగుతారు. మీరు దీనిని ఉదయం పూట టిఫిన్ తో పాటు దీనిని తీసుకోవచ్చు ఇంకా  స్నాక్ టైమ్‌లో కూడా తాగొచ్చు.

# ఈ సాల్ట్ ఎంత ప్రమాదమో తెలుసా..?



నేటి ఆధునిక జీవనశైలిలో ఫాస్ట్ ఫుడ్స్,

జంక్ ఫుడ్స్ తినడం ఒక అలవాటుగా మారిపోయింది. నూడుల్స్, ఫ్రైడ్ రైస్, సూప్స్, మంచూరియా వంటి చైనీస్ వంటకాలకు ఆ ప్రత్యేకమైన కరకరలాడే రుచిని, మంచి సువాసనను అందించడానికి ఒక ప్రత్యేకమైన సాల్ట్‌ను ఉపయోగిస్తారు.

దానినే మనం అజినోమోటో లేదా చైనా ఉప్పు అంటాం. సైంటిఫిక్ భాషలో దీనిని మోనోసోడియం గ్లూటామేట్ (ఓూఉ) అంటారు. అయితే, అజినోమోటో తింటే హార్ట్ ఎటాక్ వస్తుందని, బీపీ పెరుగుతుందని, మెదడు పాడవుతుందనే ప్రచారాలు ఎప్పటి నుంచో ఉన్నాయి. నాడీ వ్యవస్థ, మెదడుపై ప్రభావం: చైనీస్ వంటకాల్లో వాడే అజినోమోటో మానవ నాడీ వ్యవస్థను (ఔవతీలనీబీబ ూఎబబివఎ) తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఇందులోని గ్లుటామిక్ యాసిడ్ మెదడులో సమాచారాన్ని చేరవేసే న్యూరోట్రాన్స్‌మిటర్‌గా పనిచేస్తుంది. మనం తింటున్న ఆహారం ద్వారా ఈ యాసిడ్ శరీరంలో విపరీతంగా ఎక్కువైతే, అది మెదడు పనితీరును దెబ్బతీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. విపరీతమైన ఆకలి, ఊబకాయం:

అజినోమోటోకు ఒక ప్రత్యేకమైన గుణం ఉంది. ఇది నాలుకపై ఉండే రుచి గ్రంథులను ఉత్తేజపరచడమే కాకుండా, మన ఆకలిని విపరీతంగా పెంచుతుంది. దీనివల్ల కడుపు నిండినప్పటికీ మళ్లీ మళ్లీ తినాలనే కోరిక కలుగుతుంది. ఇలా పదే పదే జంక్ ఫుడ్స్ తినడం వల్ల శరీరంలో క్యాలరీలు పెరిగిపోయి, వేగంగా బరువు పెరగడం, ఊబకాయం (ూఎవబతిబిఎ) వంటి సమస్యలు వస్తాయి.

# రక్తహీనతను దూరం చేసే సాంప్రదాయ వంటకం



పాతకాలం నాటి తెలంగాణా సాంప్రదాయ ఈ వంటకం గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఈ తియ్యటి వంటకం మీరు తింటే మళ్ళీ మళ్ళీ తింటారు. అలాగే రక్తహీనతను దూరం చేస్తుంది. మీరు కూడా మీ ఇంట్లో తప్పక ట్రై చేయండి. మీరు ఈ తీపి వంటకం తింటే, ఆరోగ్యంగా ఉంటారు. పాతకాలం నాటి తెలంగాణా సాంప్రదాయ ఈ వంటకం గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఈ తియ్యటి వంటకం మీరు తింటే మళ్ళీ మళ్ళీ తింటారు. అలాగే రక్తహీనతను దూరం చేస్తుంది. మీరు కూడా మీ ఇంట్లో తప్పక ట్రై చేయండి. మీరు ఈ తీపి వంటకం తింటే, ఆరోగ్యంగా ఉంటారు. తెలంగాణ సాంప్రదాయ వంటకం బెల్లం పాశానికి కావలసిన పదార్థాలు : రెండు కప్పుల బియ్యం, కప్పున్నర బెల్లం తురుము , ఒక కప్పుల పాలను తీసుకోవాలి, రెండు టేబుల్ స్పూన్స్ నెయ్యి, ఒక టీ స్పూన్ యాలకుల పొడి, 5 జీడిపప్పు, 5 కిస్మిస్ లు రెడీ చేసి పెట్టుకోవాలి. మీ వీటిని వేరు వేరుగా తీసుకోవాలి. దీని కోసం ఎక్కువ టైం పెట్టాల్సిన అవసరం లేదు కొద్దీ నిముషాల్లోనే అవుతుంది. ముందుగా బియ్యాన్ని బాగా ఉడికించాలి : ముందుగా రెండు కప్పుల బియ్యాన్ని తీసుకుని నీటితో కడిగి బాగా ఉడికించాలి. అయితే, మరి మెత్తగా కాకుండా వీటిని బాగా ఉడికించుకోవాలి.

# టాలీవుడ్‌లో సాక్షి మడోల్కర్ జోరు.....




మోగ్లీ' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన నటి సాక్షి మడోల్కర్, టాలీవుడ్‌లో వరుస అవకాశాలు దక్కించుకుంటూ దూసుకుపోతున్నారు. ఇప్పటికే శ్రీవిష్ణు, రామ్ అబ్బరాజు కాంబోలో రాబోతున్న చిత్రంలో ఛాన్స్ కొట్టేసిన ఈ బ్యూటీ, తాజాగా మరో క్రేజీ ఆఫర్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న లేటెస్ట్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో ఆమె హీరోయిన్‌గా ఎంపికయ్యారు. సాక్షి మడోల్కర్ పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ప్రత్యేక పోస్టర్‌ను షేర్ చేస్తూ ఈ కన్ఫర్మేషన్ ఇచ్చారు. అనిల్ కుమార్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 42గా సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఇప్పటికే పూజా కార్యక్రమాలు ఘనంగా పూర్తి చేసుకున్న ఈ సినిమా, త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. సిద్ధు సరసన నటిస్తుండటంతో సాక్షి కెరీర్‌కు ఈ ప్రాజెక్ట్ ప్లస్ కానుందని నెట్టింట చర్చ సాగుతోంది.

# నేను నా హద్దులను ఎప్పటికీ దాటను!

కోలీవుడ్ యంగ్ బ్యూటీ దర్శా గుప్తా బుల్లితెర సీరియల్స్ ద్వారా నటిగా ఎంట్రీ ఇచ్చి, తన నటనతో ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్నారు. ఆ తర్వాత సినిమాలపై ఉన్న ఆసక్తితో 'రుద్ర తాండవం' అనే యాక్షన్ థ్రిల్లర్ చిత్రంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి, ఓమై గోస్ట్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం యోగిబాబె సరసన 'మెడికల్ మిరాకిల్' చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ పొలిటికల్ కామెడీ డ్రామా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ మూవీ షూటింగ్‌లో ఫుల్ బిజీ అయిపోయాన దర్శా, సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉంటారు.  తన హాట్ ఫొటోలను షేర్ చేస్తూ నెట్టింట నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. ఈ క్రమంలోనే ఆమె పోస్ట్ చేసే కొన్ని హాట్ ఫొటోలు వైరల్ కాగా.. హద్దులు మీరుతోందంటూ నెటిజన్ల నుంచి విమర్శలు వచ్చాయి. తాజాగా ఈ విమర్శలపై దర్శా గుప్తా స్పందిస్తూ నెటిజన్లకు గట్టి కౌంటర్ ఇచ్చారు. "నాసోషల్ మీడియాలో ఉన్న అభిమానులు నాకు సొంత కుటుంబం లాంటివారు. వారు నా పుట్టినరోజున లేదా ఇతర ప్రత్యేక రోజుల్లో శుభాకాంక్షలు చెబుతారని, నాతో నేరుగా మాట్లాడతారని అనుకున్నాను. నేను సోషల్ మీడియాలో చేరడానికి ఏకైక కారణం ఇదేనని మురుగన్ స్వామి సాక్షిగా చెబుతున్నాను" అని అన్నారు. అలాగే "ఈ ప్రపంచంలో నావెనుక ఏం జరుగుతుందో నాకు తెలియదు. మాఅమ్మ నేర్పించిన పద్ధతులు, విలువల ప్రకారమే నేను జీవిస్తున్నాను. నేను సెక్సీ ఫొటోలు పోస్ట్ చేయవచ్చు.. కానీ నాకు కొన్ని స్పష్టమైన హద్దులు ఉన్నాయి. ఎంత డబ్బు, కీర్తి వచ్చినా నేను ఆ హద్దులను ఎప్పటికీ దాటను. నన్ను విమర్శించినంత మాత్రాన నేనేమీ బాధపడను" అంటూ దర్శా గుప్తా చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఆమె చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




# పాన్ ఇండియాగా 'ఇంద్ర పుత్ర'...



ఇటీవలే 'చెన్నై లవ్‌స్టోరీ'తో ప్రేక్షకుల్ని పలకరించారు కిరణ్ అబ్బవరం. ఇప్పుడాయన హీరోగా ఓ పాన్ ఇండియా సినిమాని ప్రకటించారు. 'ఇంద్రపుత్ర: ఫస్ట్ చాప్టర్' పేరుతో తెరకెక్కనున్న ఈ చిత్రానికి శ్రీకాంత్ పుప్పాల దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా నిర్మిస్తున్నారు. ఈ సినిమాని సోమవారం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్మాత ప్రేరణ అరోరా మాట్లాడుతూ.. "మన పురాణాల్లో ధర్మానికి..  అధర్మానికి మధ్య జరిగే పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఇప్పటి ట్రెండ్‌కు తగిన మేకింగ్‌తో ఈ సినిమాని నిర్మిస్తున్నాం. దీనితో మేము ఓ సరికొత్త సినిమాటిక్ వరల్డ్‌ని సృష్టించబోతున్నాం. కిరణ్ ఇందులో ఓ శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారు. భాషలకు అతీతంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా దీన్ని ముస్తాబు చేయనున్నాం. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అక్టోబరు నుంచి రెగ్యులర్ చిత్రీకరణ మొదలవుతుంది. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది" అన్నారు.

# ఆకట్టుకుంటున్న 'ఐయామ్ గేమ్' ఫస్ట్ సింగిల్



మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న సరికొత్త స్టైలిష్ యాక్షన్ స్పోర్ట్స్ థ్రిల్లర్ 'ఐయామ్ గేమ్'. నహాస్ హిదాయద్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కాయదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఆంటోని వర్గీస్, సంయుక్త విశ్వనాథన్, మైస్కిన్ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. వేఫేరర్ ఫిలిమ్స్ బ్యానర్‌పై దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ స్వరాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 20న ఓణం పండుగ సందర్భంగా థియేటర్లలో విడుదల చేసేందుకు సిద్ధం చేస్తున్నారు. ఇక సినిమా విడుదల టైమ్ దగ్గర పడటంతో.. తాజాగా మ్యూజికల్ జర్నీని స్టార్ట్ చేశారు. ఇందులోని మొదటి పాట 'ఎవరే నువ్వే నాకేమవుతావే'ను విడుదల చేశారు. ఈ పాటలో దుల్కర్ సల్మాన్, కాయదు లోహర్ మధ్య చూపించిన అనురాగం, వారి సైగలు ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంటున్నాయి. "ప్రతి కాలంలోనూ ఆ రంగులంటే చాలా ఇష్టం" అనే క్యాప్షన్‌ను జత చేసి ఈ పాటను వదిలారు.

Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com